మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# ప్రజా ప్రతినిధి
తెలుగు దినపత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :252 ఆదివారం జూలై 5 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## బద్రీనాథ్ ఆలయంలో కలకలం..!



### ○విరాళాలపై విచారణ ఆరోపణలపై కమిటీ

డెహ్రాడూన్, జులై 4 (మనప్రజాప్రతినిధి): ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ఆలయంలో భక్తులు సమర్పించిన విరాళాల నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ అంశంపై విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బద్రీనాథ్‌కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అధికారిక విచారణకు ఆదేశించింది. ఆరోపణలపై నిజానిజాలు వెలికితీసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు హేమంత్ ద్వివేది మాట్లాడుతూ.. భక్తులు సమర్పించిన కానుకల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. పారదర్శకంగా విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తామని చెప్పారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసి వివరణ కోరినట్లు వెల్లడించారు. విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ అన్ని ఆధారాలను పరిశీలించనుంది. విరాళాల లెక్కలు, 2

## జెడ్పీటీసీ నుంచి సీఎంగా... ఉరుకొండపేటలో భావోద్వేగ క్షణాలు

- రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- 20 ఏళ్ల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న సీఎం
- ఆత్మీయులతో ప్రత్యేక సమావేశం



2

## ఆహార భద్రతపై సీఎస్ సమీక్ష

- కల్తీ ఆహారంపై కఠిన చర్యలు
- సమన్వయానికి ప్రత్యేక ప్రతిపాదనలు
- ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



2

## మెకానిక్‌ల ఐక్యత ఆదర్శం హరీశ్‌రావు

- ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ మంత్రి
- సొంత భవనంపై అభినందనలు
- ఆరోగ్యంపై కీలక సూచనలు



సిద్దిపేట, జులై 4(మనప్రజాప్రతినిధి): సిద్దిపేట ఫ్రెండ్స్ టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. సంఘం నూతన భవనాన్ని సందర్శించిన ఆయన సభ్యులను అభినందిస్తూ, ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న సంఘం ఐక్యత రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సమష్టి కృషితో సాధించిన ఈ విజయం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ సంఘంతో తన అనుబంధం దాదాపు రెండు దశాబ్దాల నాటిదని గుర్తు చేసుకున్నారు. ఒక చిన్న గది నుంచి ప్రారంభమైన ప్రయాణం నేడు సొంత భవనం, ఫంక్షన్ హాల్ వరకు చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేయడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు.తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా టూ వీలర్ మెకానిక్‌ల సంఘానికి సొంత భవనం ఉండటం అరుదైన విషయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆ గౌరవం సిద్దిపేట సంఘానికి దక్కడం గర్వకారణమన్నారు. మొత్తం భారం ఒకరిపై వేయకుండా సభ్యులంతా ఆర్థికంగా భాగస్వాములు కావడం వల్ల సంస్థపై యాజమాన్య భావన పెరిగిందని, అదే సంస్థను శాశ్వతంగా నిలబెడుతుందని అన్నారు. సభ్యులకు ఆరోగ్యంపై ప్రత్యేక సూచనలు చేసిన హరీశ్‌రావు, ప్రతి ఒక్కరూ రోజూ మూడు నుంచి నాలుగు కిలోమీటర్లు వేగంగా నడిచే అలవాటు చేసుకోవాలని సూచించారు. నడిచే సమయంలో ఫోన్‌లో మాట్లాడకుండా బ్రిస్క్ వాకింగ్ లేదా జాగింగ్ చేస్తే గుండె, మధుమేహం, రక్తపోటు, మూత్రపిండాల వంటి వ్యాధులను చాలా వరకు నివారించవచ్చని

## మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులు

- గాజువాకలో జయంతి వేడుకలు
- విగ్రహానికి పూలమాలర్పణ
- త్యాగాలను స్మరించిన పల్లా



విశాఖపట్నం, జులై 4 (మనప్రజాప్రతినిధి): మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా గాజువాకలో ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల గుండెల్లో గుబులు రేపిన విప్లవ వీరుడిగా అల్లూరి సీతారామరాజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, మాతృభూమి విముక్తి కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశభక్తి, త్యాగనిరతి, సేవాభావం ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే వారికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. సమాజ సేవ, దేశభక్తి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, 2

## గాంధీ ఆస్పత్రిలో... వీహెచ్‌ను పరామర్శించిన జానారెడ్డి



### -ఆరోగ్య పరిస్థితిపై ఆరా
### -త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

హైదరాబాద్, జులై 4 (మనప్రజాప్రతినిధి): ప్రభుత్వ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి. హనుమంతరావు (వీహెచ్)ను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జానారెడ్డి గాంధీ ఆస్పత్రిలో పరామర్శించారు. డాక్టర్ పూర్ణచందర్ రెడ్డితో కలిసి ఆస్పత్రికి వెళ్లిన ఆయన వీహెచ్ ఆరోగ్య పరిస్థితి, వైద్యులు అందిస్తున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. వీహెచ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడిన జానారెడ్డి, ప్రస్తుతం అందుతున్న చికిత్స గురించి ఆరా తీశారు. ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా వీహెచ్ కుటుంబ సభ్యులను కలిసిన జానారెడ్డి వారికి ధైర్యం చెప్పారు. వైద్యుల సూచనలు పాటిస్తూ చికిత్స కొనసాగించాలని సూచించారు. 2

# బద్రీనాథ్ ఆలయంలో కలకలం..!

మెదటి పేజీ తరువాయి



కానుకల నిర్వహణ విధానం, సంబంధిత ఉద్యోగుల బాధ్యతలు తదితర అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని ఆలయ కమిటీ హెచ్చరించింది. సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న మరో అంశంపై కూడా హేమంత్ ద్వివేది స్పందించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి తన వ్యక్తిగత కార్యదర్శి అనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. తనకు వ్యక్తిగత కార్యదర్శి ఎవరూ లేరని, ఆ ఉద్యోగి ఆలయ కమిటీలో సాధారణ సిబ్బందిగా మాత్రమే పనిచేస్తున్నాడని తెలిపారు. గత ముగ్గురు కమిటీ అధ్యక్షుల హయాంలో కూడా అతడే విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్ణయాలకు రావద్దని, నిర్ధారణ కాని సమాచారాన్ని నమ్మి అపోహలకు గురికావద్దని భక్తులకు ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. అధికారిక విచారణ నివేదిక వెలువడిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొంది. బాధ్యులెవ్వరైనా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇటీవల దేశంలోని పలు ప్రముఖ దేవాలయాల విరాళాల నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో బద్రీనాథ్ ఆలయంలో వచ్చిన ఈ ఆరోపణలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ప్రస్తుతం ఇవి ఆరోపణల దశలో మాత్రమే ఉన్నాయని, విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్ణయాలకు రావద్దని ఆలయ కమిటీ మరోసారి స్పష్టం చేసింది.

# జెడ్పీటీసీ నుంచి సీఎంగా... ఉరుకొండపేటలో భావోద్వేగ క్షణాలు

మెదటి పేజీ తరువాయి



నాగర్‌కర్నూల్,జులై 4 (మన ప్రజాప్రతినిధి): ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా ఉరుకొండపేటలోని శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రాకతో ఉరుకొండపేట గ్రామంలో సందడి నెలకొంది. రాజకీయ జీవితంలో జెడ్పీటీసీగా ఎన్నికైన 20 ఏళ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉరుకొండపేటలో అడుగుపెట్టిన ముఖ్యమంత్రికి గ్రామస్థులు, ఆనాటి సహచరులు, పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి తనతో కలిసి పనిచేసిన పాత సహచరులను ఆప్యాయంగా పలకరించారు. ఒక్కొక్కరితో కరచాలనం చేస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రెండు దశాబ్దాల క్రితం జరిగిన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సహచరులు 20 ఏళ్ల క్రితం తీసుకున్న ఫొటోలను చూపిస్తూ అప్పటి సంఘటనలను ముఖ్యమంత్రికి గుర్తు చేశారు. గ్రామ ప్రజల ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేనివని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదం, సహచరుల సహకారంతోనే తన రాజకీయ ప్రయాణం ఈ స్థాయికి చేరుకుందని అన్నారు.ఆలయ అభివృద్ధి పనులు పూర్తయితే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఆలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేమ్ నరేందర్ రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చాక్లెట్లతో కలకలం..!

## •పుట్టినరోజు వేడుక విషాదం •21 మంది విద్యార్థులు అస్వస్థత



చెన్నై, జులై 4 (మనప్రజాప్రతినిధి): పుట్టినరోజు సందర్భంగా పంచిన చాక్లెట్లు 21 మంది విద్యార్థులను ఆస్పత్రి పాలయ్యేలా చేశాయి. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలో ఆరో తరగతి విద్యార్థిని తన పుట్టినరోజు సందర్భంగా తోటి విద్యార్థులకు చాక్లెట్లు పంచగా, వాటిని తిన్న కొద్దిసేపటికే పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, తలతిరుగుడు, నీరసం వంటి లక్షణాలు కనిపించడంతో పాఠశాల సిబ్బంది వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విల్లుపురం జిల్లా చక్కరపురం పంచాయతీ యూనియన్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఆరో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని తన పుట్టినరోజు సందర్భంగా తరగతి గదిలోని సహ విద్యార్థులకు చాక్లెట్లు పంచింది. వాటిని తిన్న కొద్దిసేపటికే విద్యార్థులు ఒక్కొక్కరుగా అస్వస్థతకు గురయ్యారు. మొత్తం 21 మంది విద్యార్థుల్లో 11 మంది బాలికలు, 10 మంది బాలురు ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఘటనను గుర్తించిన ఉపాధ్యాయులు ఎలాంటి ఆలస్యం చేయకుండా విద్యార్థులను సమీపంలోని గింజి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వెంటనే చికిత్స ప్రారంభించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ బాలా గోపాల్ పర్యవేక్షణలో వైద్య బృందం విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలు అందిస్తోంది. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. సమాచారం అందుకున్న జిల్లా అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, పోలీసులు పాఠశాలకు చేరుకుని ఘటనపై విచారణ ప్రారంభించారు. విద్యార్థులు తిన్న చాక్లెట్ల నమూనాలను స్వాధీనం చేసుకుని ప్రయోగశాలకు పంపించారు. చాక్లెట్ల నాణ్యత, తయారీ విధానం, గడువు తేదీ, నిల్వ పరిస్థితులపై అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పాఠశాలల్లో పుట్టినరోజు వేడుకల సందర్భంగా పంపిణీ చేసే ఆహార పదార్థాల భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని వారు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చాక్లెట్ల వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారా లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే అంశంపై ఆహార భద్రతా శాఖ అధికారులు కూడా విచారణ చేపట్టారు. ప్రయోగశాల నివేదిక వచ్చిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# ఆహార భద్రతపై సీఎస్ సమీక్ష

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జులై 4 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా ఆహార భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ కల్తీ ఆహార పదార్థాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆహార భద్రతా నిబంధనలను రాష్ట్రవ్యాప్తంగా కఠినంగా అమలు చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఔషధ నియంత్రణ శాఖ, ఆహార భద్రతా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంజయ్ జాజు పేర్కొన్నారు. ఈ రెండు శాఖలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా వారం రోజుల్లో తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీని ద్వారా రెండు శాఖల పనితీరు మరింత సమర్థవంతంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయడానికి కార్యాచరణ రూపొందించాలని సీఎస్ సూచించారు. రాష్ట్రంలో నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి, సిబ్బంది కొరత, ఇతర పరిపాలనా అంశాలపై కూడా సమావేశంలో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎస్ స్పష్టం చేశారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు మరింత ముమ్మరం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు, డీజీపీ సి.వి. ఆనంద్, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రధాన కార్యదర్శులు శేషాద్రి, ఎన్. శ్రీధర్, సాధారణ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, అదనపు డీజీపీ విజయ్ కుమార్, వైద్యారోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జెడ్. చోంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఆరోగ్య కమిషనర్ సంగీత, ఔషధ నియంత్రణ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మెకానిక్‌ల ఐక్యత ఆదర్శం హరీశ్‌రావు

మెదటి పేజీ తరువాయి




చెప్పారు. రోజుకు 40 నిమిషాలు ఆరోగ్యానికి కేటాయిస్తే జీవితాంతం ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు.మద్యానికి పూర్తిగా దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సంఘ సభ్యులందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పించేలా తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సభ్యుడు ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న హరీశ్‌రావు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. సంఘం ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

# గాంధీ ఆస్పత్రిలో...
# వీహెచ్‌ను పరామర్శించిన జానారెడ్డి



వీహెచ్ త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.డాక్టర్ పూర్ణచందర్ రెడ్డి కూడా వీహెచ్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి చికిత్సకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. వైద్య బృందం అందిస్తున్న సేవలను అభినందిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీహెచ్ దీర్ఘకాలంగా ప్రజా జీవితంలో, రాజకీయ రంగంలో అందించిన సేవలను జానారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన పోషించిన పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఆయన పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఆస్పత్రికి చేరుకుని వీహెచ్ ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులు

మెదటి పేజీ తరువాయి



ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు త్యాగాలు, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పిలుపునిచ్చారు.

# చెత్తను నాలుగు రకాలుగా విభజించాలి



మనప్రజాప్రతినిధి//చేగుంట, జూలై 04: చెత్తను నాలుగు రకాల విభజించి, ప్రజలు గ్రామపంచాయతీ ట్రాక్టర్లు లకు అందజేయాలని జిల్లా జడ్పి సీఈఓ ఎల్లయ్య, తూప్రాన్ డివిల్పిఓ సాయిబాబా సూచించారు, శనివారం చేగుంట, నార్సింగి మండలాల పంచాయతీ కార్యదర్శులతో ' ఎస్ డబ్ల్యు ఎం 2026 - 4 రకాల చెత్త సేకరణ'పై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూలై 1వ తేదీ నుండి ఇళ్ల వద్దే నాలుగు రకాలుగా చెత్తను వేరు చేయాలని, వెరు చేయని వారి నుంచి గ్రామపంచాయతీ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను సేకరించకూడదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్ల వద్దే నాలుగు రకాల వ్యర్థాలను విడివిడిగా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందజేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా డిఎల్‌పిఓ ఒక అడుగు ముందుకు వేసి, తన సొంత డబ్బులతో మండల స్థాయి సమావేశాల్లో ప్లాస్టిక్ కోటెడ్,పేపర్ గ్లాసులను పూర్తిగా నిషేధించి, వాటి స్థానంలో నిరంతరం వాడుకునేలా టీ గ్లాసులను తెప్పించి అందరికీ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో చేగుంట, నార్సింగి మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం ని సన్మానించిన కౌన్సిలర్ ప్రసాద్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం ని చేర్యాల గ్రంథాలయం సందర్శనకు విచ్చేసిన సందర్భంగా ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసిన చేర్యాల మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్.అనంతరం ఆయనను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రసాద్ మాట్లాడుతూ చేర్యాల మండలంలో గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో బింగి శ్రీనివాస్,సిబ్బంది,కనకలక్ష్మి,హరి ప్రసాద్,అనిల్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో పడి వృద్ధుడు మృతి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలంలోని బీడీ కాలనీ శివారులో ఉన్న గోధుమ కుంటలో ప్రమాదవశాత్తు నీటిలో పడి ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.మృతుడు ఏలూరి బాలరాం (60),తండ్రి మల్లయ్య, వృత్తి.చేనేత కార్మికుడు, నివాసం. బచ్చన్నపేట,శనివారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు గోధుమ కుంట వద్దకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.మృతుడికి గతంలో గుండె సంబంధిత ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడి భార్య భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు హెడ్ కానిస్టేబుల్ శోభన్ తెలిపారు.ఈ సందర్భంగా వర్షాకాలంలో ప్రజలు నీటి కుంటలు,వాగులు,చెరువులు మరియు ఇతర నీటి వనరుల సమీపంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని,ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బచ్చన్నపేట పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కిండర్‌బాట్స్ రోబోటిక్స్ ప్రీ స్కూల్ ప్రారంభించిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట//(మన ప్రజాప్రతినిధి ):సదాశివపేట పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతదేశపు తొలి ఏఐ మరియు రోబోటిక్స్ ప్రీ స్కూల్ కిండర్‌బాట్స్ తన కొత్త బ్రాంచ్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ స్కూల్ డైరెక్టర్ సందీప్ ను ప్రశంసించడం జరిగింది. భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఆధునిక బాల్య విద్యను పట్టణంలోని చిన్నారులకు అందించడమే లక్ష్యంగా ఈ ప్రీ స్కూల్ ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని అన్నారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ 2 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం రూపొందించిన ఈ ప్రీ స్కూల్‌లో ఏఐ & రోబోటిక్స్ లెర్నింగ్, ఎస్ టీ ఈ ఎమ్ ఎడ్యుకేషన్, ఆటల ద్వారా అభ్యాసం ఎయిర్ కండీషన్డ్ క్లాస్‌రూమ్స్, ఆకర్షణీయమైన థీమాటిక్ క్లాస్‌రూమ్ డిజైన్స్ వంటి సదుపాయాలతో సురక్షితమైన, ఆనందకరమైన వాతావరణంలో విద్య అందించబడుతుందని,చిన్నారుల్లో సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, విమర్శనాత్మక ఆలోచన మరియు సమస్యల పరిష్కార సామర్థ్యాలను చిన్న వయస్సు నుండే పెంపొందించే విధంగా ప్రత్యేకమైన కరికులమ్ రూపొందించబడన్నారు. ఒత్తిడి లేని విద్య అందించడమే కిండర్‌బాట్స్ లక్ష్యమని, ఆనందకరమైన అభ్యాసాన్ని ఆధునిక టెక్నాలజీతో కలిపి పిల్లలను భవిష్యత్తుకు సిద్ధం చేస్తామని తెలిపారు. ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్‌కేజీ మరియు యూకేజీ తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అడ్మిషన్స్ వివరాలకు మ్యానేజింగ్ డైరెక్టర్ జీర్లపల్లి సందీప్ మరియు స్వాతి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు, చింత సాయినాథ్, 23వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి కోడూరి శరత్ చంద్ర, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చాట్ల సిద్దన్న, మండల అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్

## ప్రాణాలు పోతున్న ప్రజాప్రతినిధులు స్పందించారా




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా భద్రాచలం:రోగమొచ్చిన ఆసుపత్రికి చికిత్స ఎవరు చేస్తారు? ముఖ్యమంత్రా!జిల్లా మంత్రులా!ఏరియా ఆసుపత్రికి వైద్య సిబ్బందిని కేటాయించాలి....సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ఏజెన్సీ వైద్యాన్ని గాలికి వదిలేస్తున్న మంత్రులు సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి వైద్య సిబ్బంది నియమించి సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఆస్పత్రి ముందు సిపిఐ ఎం ఆధ్వర్యంలో ధర్నా సూపర్డెంట్ కి వినతి పత్రశీ వైద్యం అందక ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రాణాలు పోతున్న ప్రజా ప్రతినిధులు స్పందించరా అని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెంటనే వైద్యులు వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని సిపిఐఎం ఆధ్వర్యంలో శనివారం ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ రోగం వస్తే ప్రజలు ఆసుపత్రికి వెళ్తారని అటువంటి ఆసుపత్రికి నేడు రోగం వచ్చిందని ఆ రోగానికి చికిత్స ముఖ్యమంత్రి చేస్తాడా ! లేదా జిల్లా మంత్రులు చేస్తారా! అని ఏజే రమేష్ ప్రశ్నించారు.65 మంది డాక్టర్స్ ఉండాల్సిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కేవలం 18 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, 55 మంది ఉండాల్సిన నర్సింగ్ స్టాప్ 20 మంది మాత్రమే ఉంటే పేదవాడికి వైద్య సేవలు ఎలా అందుతాయని ప్రశ్నించారు. ఉన్న అరకొర సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగి పూర్తిస్థాయిలో వైద్యాన్ని కూడా అందించలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దులో ఏజెన్సీ కేంద్రంగా ఉన్న ఆసుపత్రి సమస్యలపై ఇక్కడ ఉన్న ఐఏఎస్ అధికారులు స్పందించకపోవడం విచారకరమని అన్నారు. అత్యధిక మంది గిరిజనులకు వైద్యం అందిస్తున్న ఈ ఆసుపత్రికి ఐటీడీఏ నుంచి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.వైద్యుడే ప్రజా ప్రతినిధిగా ఉన్నా ప్రభుత్వ వైద్యం అందిని ద్రాక్ష గానే మిగిలిపోతుందని ఏజే రమేష్ విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు...ఏజెన్సీ వైద్యాన్ని గాలికి వదిలేస్తున్న ముగ్గురు మంత్రులు.ఎం బి నర్సారెడ్డి సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఏజెన్సీ వైద్యాన్ని గాలికి వదిలేసారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం బి నర్సారెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే ఆపరేషన్ చేశారని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పాలకులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి ఆ దుస్థితి ఎలా వచ్చిందో సమాధానం చెప్పాలని అన్నారు. 200 పడకల సామర్థ్యం గల ఏరియా ఆసుపత్రికి సర్జన్ లేక అత్యవసర ఆపరేషన్ల కోసం కొత్తగూడెం తరలి వెళ్లే పరిస్థితులను తీసుకువచ్చారని అన్నారు. ఓవైపు జ్వరాల సీజన్ ముంచుకొస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు గాని రాష్ట్ర మంత్రులు గాని భద్రాచలం ఏజెన్సీ వైద్యంపై శ్రద్ధ చూపడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం వేరే ఆసుపత్రి సమస్యలు పరిష్కరించకపోతే సిపిఐఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను ఉదృతం చేస్తాం గడ్డం స్వామి సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శిగత నెలలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ స్వయంగా ఆసుపత్రిని సందర్శించి ఇక్కడ సమస్యలను ముఖ్యమంత్రి కి లేఖ రాసిన నేటి వరకు స్పందించలేదని గడ్డం స్వామి విమర్శించారు. జిల్లాలోని అత్యున్నతమైన వైద్య పరికరాలు గలిగిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సిబ్బందిని కేటాయించడంలో మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. గతంలో ఎన్నో అవార్డులు రివార్డులు గెలుపొంది నాలుగు రాష్ట్ర ప్రజలకు సంజీవనిగా నిలిచిన ఏరియా ఆసుపత్రి శనివారం రోజు అత్యంత దారుణ పరిస్థితికి దిగజార్చినారని స్వామి ఆరోపించారు. వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రులు స్పందించి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని గడ్డం స్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ,జీవనజ్యోతి, కనక శ్రీ, కొలగాని రమేష్, ఎస్ డి ఫిరోజ్,సంద్ర భూపేంద్ర, చుక్క మాధవరావు, అజయ్ కుమార్, చట్ల శ్రీనివాసరావు, ఏ రత్నం, కుంజ శ్రీనివాస్,20 వార్డు మెంబర్ ఇర్ప అనసూయ ,డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర శాఖ కార్యదర్శులు డి రామకృష్ణ, గోవర్ధన ఝాన్సీ ,బిన్నీ ,స్వరూప ఎర్రశెట్టి పూర్ణిమ, తదితరు పాల్గొన్నారు.

## చేర్యాల కోర్టు సందర్శించిన సిద్దిపేట జిల్లా జడ్జి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల కోర్టు ను సందర్శించిన సిద్దిపేట జిల్లా జడ్జి శ్రీయుత గౌరవనీయులు జి. సుదర్శన్.ఈ సందర్భంగా కోర్టు పరిసరాలను పరిశీలించారు మరియు పాత కేసులను త్వరగా పరిష్కరించడానికి చేర్యాల కోర్టు జడ్జి బానోతు శ్రీరామ్ ని ఆదేశించారు.కోర్టు ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.మరియు తను ఒక మొక్క నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆరే.వీరామల్లయ్య,ప్రధాన కార్యదర్శి మెరుగు.రమేష్,ఆరే.మహేందర్,బి.మనోహర్,నీరటి రాజలింగం,పొన్నం సురేష్,డి.ప్రశాంత్,బి.ప్రసాద్,మరియు జనగామ జిల్లా న్యాయవాదులు మరియు పోలీస్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలు...



సదాశివపేట //(మన ప్రజాప్రతినిధి ): శనివారం రోజు సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో రైతు భరోసా డబ్బులు వేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గార్ల కి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయి పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో సదాశివపేట బ్లాక్ అధ్యక్షులు చాట్ల సిద్దన్న గారు,మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్ గారు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ గారు, సర్పంచులు మాచిరెడ్డిపల్లి సర్పంచ్ మోహన్ గౌడ్, ఎంకేపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, పొట్టి పల్లి సర్పంచ్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, యూసుఫ్, ఉప సర్పంచ్ మహేందర్, మాజీ సర్పంచ్ ఏటిగడ్డ సంగం నర్సింలు, మాజీ వెంకటాపూర్ కృష్ణ, మాజీకోఆప్షన్ ఖలీల్, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, విట్టల్ గౌడ్, బస్వరాజ్, మల్లేశం, పోచయ్య, లక్ష్మణ్, విజయ్ కుమార్, ప్రేమనందం, శ్రీకాంత్, శ్రీకాంత్, మల్లయ్య, లక్ష్మయ్య, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాజిపల్లి రోడ్డు మీద విద్యార్థులతో ధర్నా



మెదక్//మనప్రజాప్రతినిధి : డీఎం మేడం స్పందించి బస్సు లను సమయానికి నడిపించాలి యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ మెదక్ రాజుపాల్లి హై స్కూల్ విద్యార్థులకు సమయానికి ఆర్టీసీ బస్సు లు రావడం లేదని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సమస్యలు తెలుసుకొని రోడ్డు మీద విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తూ జగన్ మాట్లాడుతూ...... స్కూల్ విద్యార్థులకు సమయానికి జిల్లా లో బస్సు లు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్కూల్ టైమ్ తొమ్మిధి గంటలకు ఉంటే విద్యార్థులు పది గంటలకు వెళ్తున్నారని ఆయన అన్నారు. ఫాస్ట్ క్లాస్ మిస్ అవుతున్నారని అన్నారు డిఎం మేడం వెంటనే స్పందించి బస్సు లను సమయానికి నడిపించే విధంగా చూడాలని అన్నారు. కనీసం బస్టాండ్ లేని పరిస్థితి ఉందని వర్షం వస్తే తడిసి పోయే విధంగా వున్నారని అన్నారు ఎమ్మెల్యే చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన తెలియజేశారు

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూలై 04: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తపస్ చేగుంట మండల అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగెళ్లపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు చేగుంట తాసిల్దార్ బల్ లక్ష్మి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ , మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని , పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని , సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె కాలపు ఒక నెల వేతనాన్ని వెంటనే విడుదల చేసి , పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 0 1 0 పద్దు కింద వేతనాలు విడుదల చేయాలి అని,జీఓ 317 నష్టపోయిన బాధితులకు న్యాయం చేసి , గురుకుల, కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, అన్నారు ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, కార్యవర్గ సభ్యులు పట్లూరి యాదగిరి, దేశపతి కృష్ణమూర్తి,సుమతి, , మండల ఉపాధ్యక్షులు మధునాల శ్రీనివాస్ మండల కోశాధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ కన్వీనర్ చరణ్ దాస్, కాంప్లెక్స్ కో కన్వీనర్ విజయలత మండల సభ్యులు బక్కప్ప, సరస్వతి, సంధ్యారాణి, సంగీత, మౌనిక,ప్రభాకర్ రెడ్డి శివకుమార్, ఉమాదేవి ఉపాధ్యాయులు రఘుపతి, రమాదేవి, శారద, రమ, ఉమామహేశ్వరి, కరుణ, సునీత, సునీత హెలెన్,వినోద, నరసింహ చారి, కిషన్, నాగరాజు,మౌనిక, సుమలత, ఊర్మిళ, సి అర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు శనివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో దొడ్డి కొమరయ్య 80 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... నేటితరం యువతకు నాటి తరం త్యాగాలను వివరించాలని దేశం కోసం వారు చేసిన అసమాన త్యాగాలను అందరికీ తెలియజేయాలని, నాడు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి బొమ్మగాని ధర్మ బిక్షం దొడ్డా నరసయ్య లాంటి మహనీయులు చేసిన అసమాన పోరాటాల వల్ల రాష్ట్రం భారతదేశంలో విలీన అయ్యిందని అందుకు మనమంతా గర్వపడాలని ఆయన అన్నారు నేడు మతోన్మాదుల కబంధహస్తాల్లో దేశం నలిగిపోతోందని, కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో దేశాన్ని ముక్కలు చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని దేశ సంపద నంతా కార్పొరేట్ శక్తులకుకట్టబెడుతూ సామాన్య మధ్యతరగతి మానవుడి జీవితాలను చిద్రం చేస్తున్నారని, అలాంటి వారి ఆటలు తిప్పి కొట్టాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో నేరేడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచి కుంకు తిరుపతయ్య బీసీ సంఘం నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య బిఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఇంజమూరి మల్లయ్య గీత సంఘం రాష్ట్ర నాయకులు కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ పిల్లలమర్రి పుల్లయ్య తక్కెళ్ళ నాగార్జున ముత్యాల భాస్కర్ చందమల్ల వెంకన్న కాలం సైదులు సూరోజు వెంకటేశ్వర్లు వాడాల భాస్కర్ షేక్ ఇంద్ర భాష ఆకారపు గణేష్ బండి శ్రీనివాస్ పాల్గొన్నారు

# అంతక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



మన ప్రజ ప్రతినిధి తెలుగు దీన పత్రిక మెదక్ జిల్లా చేగుంట : చేగుంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి సతీమణి మంజుల , శుక్రవారం రాత్రి అకాల మరణం తొ మరణించారు, మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో జరుగుతున్న అంతక్రియలో పాల్గొని,నారాయణరెడ్డి కి మనోధైర్యం నింపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముదాం శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణ కేంద్రంలో కోతుల బెడద నివారణకు శాశ్వత చర్యలు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ పట్టణంలో కోతుల బెడదను శాశ్వతంగా నివారించేందుకు మున్సిపల్ శాఖ చేపట్టిన కోతులను పట్టే ప్రత్యేక కార్యక్రమాన్ని జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి&శ్రీ కడకంచి బాలమణి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కోతులను సురక్షితంగా పట్టుకునే విధానం,సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపడుతున్న చర్యలను వారు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# జనగామ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ ఝా, డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వశీతి-లక్ష్మీ నారాయణ తో కలిసి జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన తెలంగాణ ప్రజల హక్కులు,ఆత్మగౌరవం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం,న్యాయం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు అర్పించారు.

# గొడిచెర్ల గ్రామంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాలు



మనప్రజాప్రతినిధి//అనకాపల్లి:అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాలు సందర్భంగా గోడిచెర్ల ప్రాధమిక సహకార సంఘం చెర్మన్ దార్ల కృష్ణ గారు ఆధ్వర్యంలో గొడిచెర్ల చదువుతున్న హైస్కూల్ విద్యార్థులుకి వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దార్ల కృష్ణ గారు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రత్యేక మొమెంటోలు ఆగస్టు 15 కి అందచేస్తాను అన్నారు. కార్యక్రమం లో కోపరేటివ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ ు. =. ు. రవి సంఘ జజూా కురందాసు సూర్యనారాయణ డైరెక్టర్ ప్రగాఢ బుజ్జి గారు మరియు సంఘ సిబ్బంది హైస్కూల్ ఎవీ ూ. ది. ు. సత్య కుమార్ గారు టీచర్స్ ఈ ప్రోగ్రాం లో పోల్గున్నారు

# ప్రశ్న రావణ్ పై చర్యలు తీసుకోవాలి..



మనప్రజాప్రతినిధి//అనకాపల్లి:ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ ప్రశ్న రావణ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అనకాపల్లి జిల్లా పాయకరావుపేట పోలీస్ స్టేషన్ లో జనసేన నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. అతనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదులో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, గెడ్డం చైతన్య, జగ్గన్న దొర, మండల అధ్యక్షుడు యాగదాసు నానాజీ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కర్ణాటక మరియు తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోశయ్య మృదుస్వభావి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. 16 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అరుదైన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు. యువత రోశయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, గౌరవ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది

# మధ్యాహ్నా భోజన పథకానికి వంట గిన్నెలు అందజేత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతలపెల్లి వేణు రావు



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 04 జూలై :కంది కట్కూర్ ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన వంట గిన్నెలను అందజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతలపల్లి వేణు రావు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉప సర్పంచ్ అజయ్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరం యువత అల్లూరి పోరాటస్ఫూర్తిని కొనసాగించాలి

దేవీపట్నం,జూలై 4 ప్రజా ప్రతినిధి న్యూస్.:పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామంలో అల్లూరి సీతారామరాజు 130 వ జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అఖిలపక్షం,ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ...స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు ఆనాడు రంప ప్రాంతంలో ఇటువంటి కమ్యూనికేషన్,చదువు లేని



ఆదివాసీ ప్రజలకు జరుగుతున్న అక్రమాలు,అన్యాయాలపై ప్రజలను చైతన్యం చేసి భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్ళని భారతదేశం నుండి తరిమికొట్టడంలో కీలకపాత్ర వహించారన్నారు.వీరితోపాటు గాం గంట దొర,గాం మల్లు దొర,మగ్రి కామయ్య మొదలైన వారు ఎందరో పాల్గొని ప్రాణ త్యాగం చేశారన్నారు.మన్యం వీరుల్లో ఒకరైన అల్లూరి సీతారామరాజు నేటి తరం యువతీ యువకులకు స్ఫూర్తిదాయకమన్నారు. అల్లూరి పోరాట స్ఫూర్తితో నేటితరం యువతీ యువకులు ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయులపై,చట్టాలు హక్కులపై జరుగుతున్న దాడులు పై ఆదివాసీలంత ఐక్యంగా మరో మలిదశ శాంతియుత ఉద్యమానికి సిద్ధం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయినాల శ్రీనివాసు,ఆదివాసి మహాసభ జిల్లా అధ్యక్షులు మడకం బంగారు బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి అరగటి వీరభద్రారెడ్డి,అరగటి నాగిరెడ్డి,కెచ్చెల ముద్దులరెడ్డి,పచ్చుకూరి గౌరీ శంకర్,పచ్చుకూరి అర్జునుడు,మూలెం బుచ్చిరాజు,బండారి వీరబాబు,కోనపర్తి ప్రసాద్,మాలపర్తి ఈసు,మన్నేపల్లి కోటి,కొట్టెం బన్నీ,మాదాల షణ్ముఖ,ఈరేటి యువ కిరణ్ మొదలైన వారు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల నమోదు పకడ్బందీగా చేపట్టాలి ఆకుల రాజేందర్

జమ్మికుంట, జూలై 4 (ప్రజా ప్రతినిధి రాజు వెన్నెల) ; అర్హులైన ప్రతి ఒక్కరూ కొత్త ఓటరుగా నమోదు చేసుకుని, నూతన ఓటర్ ఫారాలను పూర్తి చేసి వెంటనే సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు.శనివారం జమ్మికుంట పట్టణంలోని పలు పోలింగ్ బూత్‌లను బీఎల్ఏ-2 ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి అర్హుడూ తప్పనిసరిగా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అధికారులు 2002 ఆధారంగా మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టారని, అందించిన ఫారాలను పూర్తిగా నింపి



ఫోటో జతచేసి సమర్పించిన వారికే కొత్త ఓటు నమోదు అవుతుందని ప్రజలకు వివరించారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా బీఎల్ఓలు, బీఎల్ఏ-2లు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆకుల రాజేందర్ కోరారు.అదే సమయంలో, కొంతమంది బీఎల్ఓలు అధికార పార్టీ నాయకులను అనుసరిస్తూ స్థానికంగా లేని వారి పేర్లతో దొంగ ఓట్ల నమోదుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాంటి అక్రమాలను ముసాయిదా ఓటర్ జాబితా దశలోనే గుర్తించి తొలగిస్తామని తెలిపారు. ఇందుకోసం బీజేపీ బీఎల్ఏ-2 ప్రతినిధులు అప్రమత్తంగా పనిచేయాలని సూచిస్తూ, దొంగ ఓట్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ధార్మిక సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్ బచ్చు శివకుమార్, బీఎల్ఏ-2 ప్రతినిధి ఎదలాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్, అక్రమ రవాణాకు యువత దూరంగా ఉండాలి ఏసీపీ మాధవి, సీఐ రామకృష్ణ

## విలాసాగర్ లో యువతకు అవగాహన సదస్సు నిర్వహించిన పోలీసులు


జమ్మికుంట, జూలై 4 (ప్రజా ప్రతినిధి రాజు వెన్నెల) ; యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ పిలుపునిచ్చారు.శనివారం విలసాగర్ గ్రామంలో యువతకు డ్రగ్స్ నివారణ, అక్రమ ఇసుక రవాణా నియంత్రణ, గ్రామ భద్రత వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ, యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు.సీఐ రామకృష్ణ మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణా వంటి



చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు ప్రజలకు భద్రత మరింత మెరుగుపడుతుందని వివరించారు.అనంతరం యువతతో కలిసి వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజ హితం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుక్కల గుంపులతో గ్రామంలో కలకలం.. చర్యలు ఎప్పుడు

(మన ప్రజాప్రతిని జూలై 04):సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని సూరంపల్లి గ్రామంలో వీధి కుక్కల హంగామా మళ్లీ ప్రారంభమైంది. గ్రామంలోని ప్రధాన వీధులు, గల్లీల్లో గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రావాలంటేనే ఆందోళన చెందుతున్నారు.గ్రామంలోని పలుచోట్ల కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనదారులను వెంబడించడం, పాదచారులపై మొరుగుతూ దాడికి యత్నించడం వంటి ఘటనలు



చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో కుక్కల దాడులతో ప్రజలు గాయపడిన ఘటనలు కూడా జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనుల నిమిత్తం బయటకు వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో వీధి కుక్కల నియంత్రణకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రజల భద్రత దృష్ట్యా వీధి కుక్కల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




# కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా శ్రమించాలి

## రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ధ్యేయం

## మంత్రి పోన్నం ప్రభకర్

మనప్రజాప్రతినిధి/ రాజన్నసిరిసిల్ల జూలై, 04:రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే కాకుండా, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని



మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి సామాన్య పౌరుడికి, అర్హుడైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో నాయకులు శ్రమించాలని సూచించారు. ముఖ్యంగా సిరిసిల్ల ప్రాంతంలో పద్మశాలి (చేనేత) కార్మికులకు ఎదురవుతున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని పట్టణ అధ్యక్షులు సూర దేవరాజుకు మంత్రి స్పష్టం చేశారు.మంత్రిని కలిసిన వారిలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ చేనేత విభాగం అధ్యక్షులు గుడిశెట్టి బాలరాజు, పద్మశాలి సంఘం డైరెక్టర్ ఆడెపు ప్రసాద్, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి కలీం, సదుల గంగాధర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామంలో పనిచేయని బోరింగులు రిపేర్ చేయాలి గ్రామస్తుల ఆవేదన

సదాశివపేట మండల రిపోర్టర్ జులై 4 (మన ప్రజా ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండలం సూరారం గ్రామంలో గత కొన్ని రోజులుగా త్రాగునీటి సమస్య తీవ్రంగా నెలకొంది గ్రామంలో ఉన్న అన్ని బోర్ మోటార్ హ్యాండ్ బోర్ పాడైపోవడంతో తాగునీటి సరఫరా పూర్తిగా ఆగిపోయింది ఈ విషయాన్ని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు అయితే బడ్జెట్ లేకపోవడం వల్ల బోర్ మోటర్ రిపేర్ చేయడానికి నెల రోజుల నుంచి రెండు నెలలు పట్టవచ్చునని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు తాగునీటి కూడా నీళ్లు లేని పరిస్థితిలో సూరారం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే తాగునీటి సమస్యలు పరిష్కరించని యెడల గ్రామస్తులు ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం అని అన్నారు



# బడంగ్పేట్ శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల ర్యాలీ



- బడంగ్‌పేట్ శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ
- మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలని పిలుపునిచ్చారు.
- మీర్‌పేట్ సీఐ శోభన్, మారుతీనగర్ అధ్యక్షుడు ఏగిరిశెట్టి సైదులు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.
- క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి మెడల్స్, సర్టిఫికెట్లు పంపిణీ




మనప్రజాప్రతినిధి//మహేశ్వరం: పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత ఈ లక్ష్యంతో బడంగ్పేట్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి పర్యావరణ పరిరక్షించాలని, ప్లాస్టిక్ ఉపయోగాన్ని నిర్మూలించాలి. అనే విషయాల మీద విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మీర్పేట్ సి ఐ శోభన్ , మారుతి నగర్ ప్రెసిడెంట్ ఏగిరిశెట్టి సైదులు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, ప్రిన్సిపల్ కళ్యాణి విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన కాంపిటీషన్లో విజయం సాధించిన వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ జిఎం వెంకట్ , కోఆర్డినేటర్ రమేష్ , డిన్. మల్లిఖార్జున్ ఏవో ఉపేంద్ర , ప్రైమరీ ఇన్చార్జ్ శ్రావణి , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేత , శ్రీనివాస్, ఉపాధ్యాయ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

